సీనియర్ సివిల్ కోర్టు ఏజీపీగా చంద్రఋషి

ఎలగందుల చంద్రఋషి

జనగామ, డిసెంబర్ 22(నమస్తే తెలంగాణ) : జనగామ జిల్లా సీనియర్ సివిల్ కోర్టులో అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్ (ఏజీపీ)గా సీనియర్ న్యాయవాది ఎలగందుల చంద్రఋషిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ లా శాఖా కార్యదర్శి ఆర్ తిరుపతి అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. ఎలగందుల చంద్రఋషి 1999నుంచి 25యేళ్లుగా జనగామ కోర్టు పరిధిలో సీనియర్ న్యాయవాదిగా నిరంతర సేవలు అందిస్తున్నారు. న్యాయపరమైన వివిధ అంశాలలో తన సుదీర్ఘ అనుభవాన్ని ఉపయోగించి అనేక కేసుల పరిష్కారంలో విశేష ప్రదర్శన చూపించారు. ప్రస్తుతం చంద్రఋషి జనగామ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తూ, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. న్యాయవాద వృత్తిలో తన నిబద్ధత, అంకితభావం, నైతికత, న్యాయంపై ఆయన చూపించిన తపన వల్ల ఆయనకు ఈ అవకాశం లభించింది. చంద్రఋషి ఏజీపీగా నియమితులు కావడంపై జనగామ బార్ అసోసియేషన్ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ నియామకాన్ని ఒక గొప్ప గౌరవంగా భావిస్తూ, న్యాయవాద వృత్తి నిబద్ధతకు ఇది నిదర్శనమని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా చంద్రఋషి మాట్లాడుతూ న్యాయ వ్యవస్థ తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుని, న్యాయ పరంగా జిల్లా ప్రజలకు న్యాయం అందించేందుకు నిరంతరం శ్రమిస్తానన్నారు. నా నియామకానికి తోడ్పడిన రాష్ట్ర ప్రభుత్వానికి, లా సెక్రటరీ ఆర్ తిరుపతికి కృతజ్ఞతలు తెలిపారు.


జిల్లా కేంద్రంలో నిరవధిక దీక్షలో పాల్గొన్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

జనగామ, డిసెంబర్ 22 (నమస్తే తెలంగాణ) : గత 20యేళ్లుగా పని చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను తక్షణమే విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులరైజ్ చేయాలని టీ యూటీఎఫ్ రాష్ట్ర బాధ్యులు బుర్ర రమేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు తాడూరు రమేశ్ ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె దీక్షలు 13వ రోజుకు చేరుకున్న సందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు బుర్ర రమేశ్, పగడాల భాస్కర్, కనకయ్య, రేణిగుంట్ల మురళి పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బుర్ర రమేశ్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆరోగ్య బీమా కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దయాకర్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీలత, సుకన్య, శివకుమార్, స్వామి, ఉమాపతి, విజయ, రాణి, కవులు, కళాకారులు, ఉపాధ్యాయులు వెంకటేశ్వరరెడ్డి, ఉప్పల వసంత, కవయిత్రి లావణ్య, వెంకటేశ్వర్లు, కనకయ్య, రచయితల సాంస్కృతిక కార్యదర్శి జీవై కృష్ణ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కడియం శ్రీహరికి వినతిపత్రం అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డి, సీపీఐ నాయకులు

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డి

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 22 : అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు అందించాలని కోరుతూ సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి ఎమ్మెల్యే కడియం శ్రీహరికి వినతిపత్రం అందించారు. ఆదివారం హనుమకొండలోని నివాసంలో ఎమ్మెల్యే కడియంశ్రీహరిని కలిసి స్టేషన్‌ఘన్‌పూర్‌ను మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ అయ్యేందుకు కృషి చేసినందుకు కడియంకు సీపీఐ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాప్రయోజన కార్యక్రమాల్లో సీపీఐ ఎప్పుడూ ప్రభుత్వానికి చేయుతనందిస్తుందన్నారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు సుగుణమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి ఆదిసాయన్న, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎండీ యూనస్, స్టేషన్‌ఘన్‌పూర్, రఘునాథపల్లి, చిల్పూరు మండలాల కార్యదర్శులు సముద్రాల రాజు, కావటి యాదగిరి, కుమారస్వామి, ఆశీర్వాదం, యాదగిరి పాల్గొన్నారు.

అధైర్య పడొద్దు..అండగా ఉంటా

- **ప్రజా సమస్యలపై పోరాడుదాం**
- **మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య**

మాజీ ఎమ్మెల్యే రాజయ్య, బీసీసెల్ మండల అధ్యక్షుడు కాసర్ల సుధీర్‌ను సన్మానిస్తున్న నాయకులు

లింగాలఘనపురం, డిసెంబర్ 22 : బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు అధైర్యపడాల్సిన అవసరం లేదని, అండగా ఉంటానని స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య కార్యకర్తలకు ధైర్యం ఇచ్చారు. హనుమకొండలోని తన నివాసంలో రాజయ్యను మండల బీఆర్ఎస్ శ్రేణులు ఆదివారం కలిసి పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా పార్టీ పరంగా ఏ కార్యక్రమాన్ని చేపట్టాలన్నా పోలీసులు చీటికీ మాటికీ ముందస్తుగా అదుపులోకి తీసుకుంటున్నారని రాజయ్య దృష్టికి తీసుకవచ్చారు. దీనికి రాజయ్య స్పందిస్తూ ప్రజల పక్షాన నిలిచి ప్రజాసమస్యలపై బరాబర్ పోరాటాలు చేద్దామన్నారు. కాంగ్రెస్ ప్రజలకిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఆరు గ్యారెంటీలు గాలిలో కలిపేశారన్నారు. హామీలను అమలు చేసేంతవరకూ ఉద్యమించి, ప్రభుత్వం మెడలు వంచి సమస్యలను పరిష్కరించుకుందామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి బస్వగాని శ్రీనివాస్‌గౌడ్, కడ్డూరి సోంరెడ్డి, కాసర్ల సుధీర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బీసీసెల్ అధ్యక్షుడిగా సుధీర్

బీఆర్ఎస్ బీసీసెల్ మండల అధ్యక్షుడిగా పటేలుగూడెంకు చెందిన కాసర్ల సుధీర్‌ను నియమిస్తూ ఆదివారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సుధీర్ విలేకరులతో మాట్లాడుతూ, మండలంలో బీఆర్ఎస్ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానన్నారు. తనకీ పదవిని ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య, ఇప్పించిన మండల కార్యవర్గానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడలకు మహేశ్

బబ్బూరి మహేశ్

దేవరుప్పుల, డిసెంబర్ 22 : ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగిన సీఎం కప్ రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీల్లో మండల కేంద్రానికి చెందిన సాయి ప్రశాంతి విద్యానికేతన్ విద్యార్థి బబ్బూరి మహేశ్ ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ తోటకూరి పాండు కృష్ణ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరకదారుఢ్యం తోపాటు చురుకుదనం, సామాజిక పునర్నిర్మాణానికి తోడ్పడుతాయని అన్నారు. అనంతరం మహేశ్‌ను పాఠశాల ప్రిన్స్‌పాల్ స్వప్న, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ వరలక్ష్మి

రాష్ట్ర స్థాయి క్రీడలకు గురుకుల విద్యార్థులు

జఫర్‌గఢ్, డిసెంబర్ 22 : సీఎం కప్ క్రీడల్లో రాష్ట్ర స్థాయికి సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ వరలక్ష్మి తెలిపారు. ఆదివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికైన విద్యార్థినులను ఉపాధ్యాయినులతో కలిసి ఆమె అభినందించారు. జనగామలో జరిగిన జిల్లాస్థాయి హ్యాండ్ బాల్, ఫుట్‌బాల్, బాక్సింగ్, వాలీబాల్ క్రీడల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

ఇక తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా ఏపీజీవీబీ

కత్తి శ్రీనివాస్, మేనేజర్

దేవరుప్పుల, డిసెంబర్ 22 : ఏపీ గ్రామీణ బ్యాంకులు జనవరి 1నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంకులుగా చెలామణి అవుతాయని సింగరాజుపల్లి ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్ కత్తి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం మాట్లాడుతూ భారత ఆర్థిక సేవల విభాగం ఆదేశాల మేర తెలంగాణలో ఉన్న ఏపీజీవీబీ శాఖలన్నీ తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనమవుతున్నట్టు శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ ప్రక్రియ వల్ల ఈ నెల 26నుంచి ఈ నెలాఖరు వరకు భీమా ప్రీమియం, అటల్ పెన్షన్ యోజన చెల్లింపులు తాత్కాలికంగా నిలిపివేయబడుతాయని తెలిపారు. ఇన్సూరెన్స్ ఆటో పునరుద్ధరణ, చెల్లింపుల కోసం తగినంత నగదు ఖాతాల్లో ఉంచాలని వినియోగదారులకు కోరారు. పేరు మార్పుకోసం తాత్కాలికంగా జరిగే ఈ అసౌకర్యానికి ఖాతాదారులు సహకరించాలని మేనేజర్ శ్రీనివాస్ కోరారు.

మాజీ ఎంపీపీ కుటుంబానికి పరామర్శ

బచ్చన్నపేట, డిసెంబర్ 22 : పడమటికేశ్వాపూర్‌కు చెందిన మాజీ ఎంపీపీ ఆరుగొండ పరశురాములు సతీమణీ ఇటీవల మృతి చెందడంతో ఆదివారం దశదిన కర్మ జరిగింది. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి సహా మండల పార్టీ అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, జిల్లా నేతలు జంగిటి విద్యానాథ్ హాజరై పరామర్శించి ధైర్యం చెప్పారు. నాయకులు కొమ్ము రవి, జీవన్‌రెడ్డి, నర్సింహాయాదవ్, బాలరాజు పాల్గొన్నారు.

మంటలు ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

వినాయక కాటన్ ఇండస్ట్రీలో అగ్ని ప్రమాదం

- **సీసీఐ పత్తికి తప్పిన ముప్పు**
- **50 క్వింటాళ్ల ప్రైవేట్ పత్తి దగ్ధం**

దేవరుప్పుల, డిసెంబర్ 22 : మండలంలోని బంజర గ్రామపంచాయతీ పరిధిలోని వినాయక కాటన్ ఇండస్ట్రీస్‌లో ఆదివారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం సంభవించింది. జిన్నింగ్ మిషన్ నడుస్తుండగా షార్ట్ సర్క్యూట్ సంభవించడంతో 300క్వింటాళ్ల వరకు ఉన్న ప్రైవేట్ కొనుగోలు చేసిన పత్తి కుప్పకు నిప్పంటుకుంది. క్షణాల్లో మంటలు చెలరేగడంతో వెంటనే అప్రమత్తమైన మిల్లు సిబ్బంది తమ వద్ద ఉన్న ఫైర్ ఆపరేటర్లతో మంటలను ఆర్పేప్రయత్నం చేశారు. మిల్లు యాజమాన్యం సమాచారం ఇవ్వడంతో రెండు ఫైరింజన్‌లు రెండు గంటలపాటు కష్టపడి మంటలను అదుపులోకి తెచ్చారు. దీంతో పత్తి కుప్పలో 50క్వింటాళ్ల పత్తికి నష్టం జరిగినట్టు కాటన్ మిల్ యజమాని వనపర్తి శ్రీనివాస్ తెలిపారు. కాగా మిల్లులో సీసీఐకి చెందిన పత్తి ఓ పక్కన ఉన్నా దానికి ఎలాంటి నష్టం వాటిల్లలేదని ఆయన తెలిపారు. వెంటనే ఫైర్ ఇంజిన్లు రావడంతో పెద్ద ప్రమాదం తప్పిందని, సీసీఐ పత్తి అంటుకుంటే భారీ నష్టం సంభవించేదని ఆయన అన్నారు.


హైదరాబాద్ రామోజీఫిల్మ్ సిటీ వద్ద పడమటికేశ్వాపూర్ విద్యార్థులు

విజ్ఞాన విహారయాత్రకు వెళ్లిన విద్యార్థులు

బచ్చన్నపేట, డిసెంబర్ 22 : మండలంలోని పడమటికేశ్వాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆదివారం హైదరాబాద్‌కు విజ్ఞాన విహారయాత్రకు వెళ్లారు. 8, 9, 10 తరగతికి చెందిన 110 మంది విద్యార్థులు హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీకి వెళ్లి తిలకించారు. ఫిల్మ్ సిటీలో ఉన్న స్పేస్ సెంటర్, ఫిల్మ్ దునియా, మూవీ మేకింగ్, స్టంట్‌షో వంటి ఈవెంట్స్‌ను వారు తిలకించారు. అదేవిధంగా కార్నీవాల్ వంటి అద్భుతమైన దృశ్యాలను తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాల హెచ్ఎం జటోతు విజయ ఆధ్వర్యంలో విహారయాత్ర కొనసాగింది. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి

గణిత మోడల్స్‌ను పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 22 : మండలంలోని ఛాగల్ ఉన్నత పాఠశాలలో శ్రీశ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గణిత సంబంధమైన పోటీలు ఇన్‌చార్జి హెచ్ఎం శ్రీమతి పరమేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్‌ను పోలేవిధంగా నందగోపాల్ అనే విద్యార్థిని డ్రాయింగ్ ఉపాధ్యాయులు శ్రీమతి దేవేందర్‌కౌర్ తయారు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గణిత ఉపాధ్యాయులు కొల్లూరు ప్రకాశం, విజయకుమారి ఆధ్వర్యంలో విద్యార్థులతో గణిత సంబంధిత మోడల్స్ ప్రదర్శించారు. పరమేశ్వరి, కొల్లూరు ప్రకాశం, విజయకుమారి శాంతి, లలిత కుమారి, దేవేందర్‌కౌర్, శ్రీనివాస్, సోమరాజు, వెంకటేశ్వర్లు, వేణుగోపాల్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి నాయకుల పరామర్శ

న్యాలపోగుల రాజయ్య మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

చిల్పూరు, డిసెంబర్ 22 : మండలంలోని చిన్నపెండ్యాల గ్రామానికి చెందిన మాజీ వార్డు మెంబర్ న్యాలపోగుల రఘునాథ్ తండ్రి రాజయ్య(85) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. కాగా, పలువురు పద్మశాలి సంఘం నాయకులు రాజయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. చిల్పూరు మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం జాయింట్ సెక్రటరీ గజ్జెల దామోదర్, అంబేద్కర్ ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి ఇల్లందుల సుదర్శన్, మాజీ సర్పంచ్ మామిడాల లింగారెడ్డి, తాళ్లపల్లి సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ సంపత్‌కుమార్, చిల్పూరు మండల పద్మశాలి సంఘం యూత్ అధ్యక్షుడు పేరాల నాగభూషణం, గ్రామనాయకులు వేమునూరి శ్రీనివాస్, పేరాల నాగచంద్రు, శ్యామల రాములు, పేరాల కుమారస్వామి, కనుకుంట్ల యాదగిరి, కూరపాటి రమేశ్, మోటం రాములు, పేరాల నాగచంద్రు, మెరుగు కుమారస్వామి, సాంబరి జంపయ్య పరామర్శించిన వారిలో ఉన్నారు.

అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం

జఫర్‌గఢ్. డిసెంబర్ 22 : సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను ఆదివారం దహనం చేశారు. జఫర్‌గఢ్‌లోని గాంధీసెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఎం జిల్లా కార్యవర్గసభ్యులు రాపర్తి సోమయ్య హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అమిత్‌షా ఉద్దేశ పూర్వకంగానే అనుచిత వ్యాఖ్యలు చేశాడన్నారు. అనుచిత వాఖ్యలకు నిరసనగా అమిత్ షా దిష్టి బొమ్మను దహనం చేసినట్లు సోమయ్య తెలపారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, నాయకులు కాట సుధాకర్, అజయ్, కొమురయ్య, నర్సింగం, రవి, శోభ పాల్గొన్నారు.

గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధికార ప్రతినిధిగా నర్సయ్య

బూడిద నర్సయ్య

లింగాలఘనపురం, డిసెంబర్ 22 : గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్రఅధికార ప్రతినిధిగా నవాబుపేటకు చెందిన బూడిద నర్సయ్యను ఆదివారం నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు జనగామ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగిన నర్సయ్యకు రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులు కావడంపై స్థానికులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్

దేవరుప్పుల, డిసెంబర్ 22 : కడవెండి వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసి యజమానులపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై సృజన్‌కుమార్ తెలిపారు, పొట్టిగుట్ట తండాకు చెందిన మూఢ వీరన్న, మూఢ నర్సింహలు తమ ట్రాక్టర్లతో ఎలాంటి అనుమతులు లేకుండా కడవెండి వాగు నుంచి ఇసుక తరలిస్తున్నారు. అందిన సమాచారంతో వెళ్లి ఆ ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్‌స్టేషన్ తరలించినట్టు ఎస్సై తెలిపారు.

గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి

యాదయ్య(ఫైల్)

లింగాలఘనపురం, డిసెంబర్ 22 : గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి చెందడం ఆదివారం లింగాలఘనపురంలో విషాదాన్ని నింపింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.. గట్టగల్ల యాదయ్య(70) ఆరేళ్ల క్రితం లింగాలఘనపురం సర్పంచ్‌గా కొనసాగారు. ఈ నెల 17ఛాతీలో నొప్పిగా ఉందని కుటుంబ సభ్యులకు తెలుపగా, చికిత్స కోసం హైదరాబాద్‌లోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు. యాదయ్యకు స్టంట్ వేసి చికిత్స చేసి, శనివారం రాత్రి జనరల్ వార్డుకు తరలించారు. మళ్లీ గుండె నొప్పి రావడంతో యాదయ్య మృతి చెందాడు. మృతుడికి భార్య పెంటమ్మ, ముగ్గురు కుమారులున్నారు. అందరితో కలివిడిగా తిరిగే యాదయ్య అకస్మాత్తుగా మృతిచెందం లింగాలఘనపురంలో విషాదాన్ని నింపింది.

బాలిక అదృశ్యం

పద్మప్రియ (ఫైల్)

చిల్పూరు, డిసెంబర్ 22 : బాలిక అదృశ్యమైన ఘటన మండలంలోని చిన్నపెండ్యాలలో చోటుచేసుకుంది. ఎస్సై సిరిపురం నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం. చిన్నపెండ్యాలకు చెందిన పాశికంటి రాజుకు కూతురు పద్మప్రియ(15), కుమారుడు ఉన్నారు. రాజు తన భార్యతో కలిసి జీవనోపాధి కోసం హైదరాబాద్‌లో ఉంటున్నాడు. కాగా, కూతురు పద్మప్రియ చిన్నపెండ్యాలలోనే రాజు తండ్రి కుమారస్వామి వద్ద ఉంటూ ఇంటర్ చదువుతున్నది. ఈ క్రమంలో పద్మప్రియ శనివారం రాత్రి 9గంటలకు ఎదురింటి వారి ఇంటికిపోయి వస్తానని చెప్పి అర్ధరాత్రి వరకు కూడా రాలేదు. బంధువులు, పరిచయస్తుల ఇళ్ల వద్ద వెతికినా ఆచూకీ తెలియలేదు. ఈ మేరకు రాజు తన కూతురు కనిపించడం లేదని ఆదివారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవీన్‌కుమార్ తెలిపారు.

ఆర్థిక సాయం అందిస్తున్న మిత్రులు

స్నేహితుల కుటుంబాలకు ఆర్థిక సాయం

నర్మెట, డిసెంబర్ 22 : మండలంలోని మచ్చుపహాడ్ గ్రామంలో 2004-05 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు తమతోటి విద్యార్థుల కుటుంబాలకు రూ.25వేల ఆర్థిక సాయం అందించారు. కుసుంబాయితండాకు చెందిన భూక్యా శ్రీను, గుగులోత్ రేణుక భర్త ఇటీవల మరణించారు. వారి పిల్లల చదువుకు శ్రీను కుటుంబానికి రూ.10వేలు, రేణుక కుటుంబానికి రూ.15వేల ఆర్థిక సాయం అందించారు.

29న ఉమ్మడి జిల్లా స్థాయి చదరంగ పోటీలు

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 22 : తెలంగాణ చెస్ అసోసియేషన్ సహకారంతో వరంగల్ జిల్లా చదరంగ సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 29న ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అండర్-17 చదరంగ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వహణ కార్యదర్శి కన్న తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే బాలబాలికలు 2008 సంవత్సరంలో, ఆ తర్వాత జన్మించిన వారు ఈ పోటీలకు అర్హులన్నారు. పోటీలను హనుమకొండ పబ్లిక్‌గార్డెన్ ఎదురుగా ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విజేతలకు నగదు బహుమతితో పాటు ట్రోఫీలు, మెడల్స్, సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు, మరిన్ని వివరాలకు 90595 22986లో సంప్రదించాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOTS FOR SALE

★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎల్క్ట్రిసిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్ర: 8109994456.
NT-326623

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, ఫార్మసీ, GNM, నర్సింగ్, B.Ed, B.P.Ed, MBA. Dr. J S అకాడమి (ISO 9001 : 2015 సర్టిఫైడ్). ఫోన్: 8866977112
NT-337306

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

బాధితుడిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

కొడకండ్ల, డిసెంబర్ 22 : మండలంలోని నర్సింగాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కప్పల రాజాలు, మట్టె అంజయ్య ఇటీవల శస్త్ర చికిత్స చేసుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదివారం వారి కుటుంబాలను పరామర్శించారు. అదేగ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పనస చంద్రమౌళి తండ్రి పనస పాపయ్య ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఏడునూతుల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు బొల్ల వెంకన్న తల్లి ఉప్పలమ్మ మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిందే రామోజీ, జీసీసీ మాజీ చైర్మన్ గాంధీనాయక్, పట్టణాధ్యక్షుడు మసురం వెంకట నారాయణ, నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దేశగాని సతీశ్, మాజీ వైస్ ఎంపీపీ వీరసోములు, నాయకులు కప్పల శ్రీనివాస్, ఎలికట్టే సోమన్న, దూదిగాని లింగయ్య, సమయ్య, కుంచం హరీశ్, మధు, పనస రాజు, యాకేశ్ పాల్గొన్నారు.

రవికి రూ.56వేలు అందిస్తున్న ఆ గ్రామ వలంటీర్లు

రవికి ఆర్థిక సాయం

లింగాలఘనపురం, డిసెంబర్ 22 : అనారోగ్యంతో కాలుకోల్పోయి బాధపడుతున్న మండలంలోని గుమ్మడవెల్లికి చెందిన రవికి ఆ గ్రామ వలంటీర్లు రూ.56 వేలు ఆదివారం అందించారు. వివరాల్లోకి వెళితే.. గుమ్మడవెల్లికి చెందిన నిరుపేద అయిన రవి ఆ గ్రామంలో నాయీబ్రాహ్మణ వృత్తిని చేపట్టి జీవనోపాధి పొందుతూ, అతి కష్టంమీద కుటుంబ భారాన్ని మోస్తున్నాడు. ఈ క్రమంలో రవికి ఇన్‌ఫెక్షన్ అయి కాలు తీసివేశారు. పరిస్థితిని గమనించిన గ్రామానికి చెందిన కొందరు యువకులు వలంటీర్లుగా ఏర్పడి చందాలు సేకరించారు. లభించిన రూ.56వేలను రవికి అందించారు.

బాల్య స్మృతులు మరువలేనివి

- **స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**
- **కూనూరులో ఘనంగా 'పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ' వేడుకలు**

పూర్వ విద్యార్థులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జఫర్‌గఢ్, డిసెంబర్ 22 : బాల్య స్మృతులు చాలా గొప్పవని, వాటిని మరిచిపోలేమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని కూనూరు ప